# అనుకున్నదొక్కటి..అయినదొక్కటి..

- వాజేడు వైపు అందరి చూపు
- అంతా తూచ్ అంటూ అవాక్కైయ్యే ప్రసంగం
- ఎవరిపై ఆరోఫణలు చేయకుండా అభివృద్ది మంత్రాన్ని జపించిన మాజీ మంత్రి
- కార్యకర్తల్లో నిరాశ
- ఇంకా ఎన్నాళ్లు ఈ అవమానాలంటూ చిదరింపు

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్):** అనుకున్నదొక్కటి..అయినది మరొక్కటి.. బోల్తా కొట్టిందిలే బుల్ బుల్ పిట్ట అని సిని కవి రాసిన పాట తరహాలోనే ఉంది నిన్న కొందరి పరిస్థితి.. అక్కడేదో జరుగుతుంది..? ఆయన నోట ఏ మాట వస్తుంది..? ఎలాంటి సంచలనం ప్రకటన చేయబోతున్నారు.. కలిసుంటారా..? వీడిపోతారా..? అటు గులాబీ శ్రేణుల్లో.. ఇటు తెలుగు రాష్ట్ర ప్రజల్లో ఉత్కంఠగా ఎదురు చూసిన నేపథ్యంలో గుట్టను తవ్వి ఎలుకను పట్టిన చందంగా అయిపోయింది.. ఎదురీదుతారని భావించిన కొందరి నేతల ఆశలకు నీళ్లు చల్లుతూ ఆ పెద్దాయన నిప్పులు చెరగాల్సిన నేతపై ప్రశంసలు కురిపించడం పట్ల పార్టీ శ్రేణులు నైరాశ చెందినట్లు తెలుస్తోంది.. 350 కిలోమీటర్ల పాటు మూకుమ్మడిగా బయలుదేరిన ఆ నేత.. అంతా తూచ్ అంటూ అందరు అవాక్కైయ్యే ప్రసంగం చేసినట్లు ఆ నేత వర్గీయులు చెప్పుకుంటున్నారు.. ఆ ప్రసంగానికే 300 కిలోమీటర్లు పిలవాలన అన్నట్లుగా పార్టీ శ్రేణుల్లో కొందరు చీదరించు కున్నారంటా..? ఇంకాఏముందని అందులో కొనసాగుతున్నారని మాజీ మంత్రి వర్గీయులు బహిరంగంగానే ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలు స్తోంది.. ఇంకా ఎన్నాళ్లు మాకు ఈ అవమానాలు.. ఎన్నాళ్లు భరించాలి ఈ వెనకబాటుతనాన్ని అంటూ కొందరు అగ్రనేతలు అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు ప్రచారం జరుగుతోంది.. అసలు ఆ కథ ఏంటి..? గులాబీ శ్రేణుల్లో ఎందుకు చీదరింపు.. ఒకసారి పూర్తి వివరాలు చూద్దాం..

టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉన్నట్లుండి ఓ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.. ములుగు జిల్లా వాజేడు మండలంలో ఓ మిత్రుడు భోజనానికి ఆహ్వానించిన నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి సుమారు 500 కార్లలో భారీ ర్యాలీతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఖమ్మం జిల్లా కేంద్రానికి సుమారు 250 కిలోమీటర్ల దూరం ఉన్న ఈ ప్రాంతానికి వందలాధికార్లతో ర్యాలీ నిర్వహించడం, జిల్లా కానీ జిల్లాలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో తెలుగు రాష్ట్రాల్లో ఒక్కసారిగా రాజకీయ వాతావరణం నేలకొంది.. తుమ్మల నాగేశ్వరరావు ఎందుకు ఈ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.. పార్టీ వీడుతున్నారా..? పార్టీలోనే ఉంటారా..? అధినేతపై హాట్ కామెట్స్ చేస్తారా..? ఏ పార్టీలోకి వెళ్తారు.. ఆయన వర్గీయులకు ఏం చెప్పబోతున్నారని సవాలక్ష ప్రశ్నలతో అటు ప్రజలు, ఇటు మీడియా ఉత్కంఠగా ఎదురుచూసింది.. రోజంతా టెన్షన..టెన్షన్ తో ప్రజలందరు వాజేడు వైపే చూసిన పరిస్థితి కనిపించింది. అంతే కాకుండా వాజేడులోని ఆత్మీయ సమ్మేళనంపై ఇంటిలిజెన్సీ విభాగం నిఘా పెట్టింది.. అక్కడ ఏం జరుగుతుందోనని ఆసక్తిగా ఎదురుచూసిన పరిస్థితి ఉంది. ఈ కథ కొంచం పక్కన బెడితే మాజీ మంత్రి వర్గీయులు, ఆయన అభిమానులు, పార్టీ శ్రేణులు కూడా కచ్చితంగా తుమ్మల సంచలన నిర్ణయం తీసుకోబోతున్నారు.. ఏదో ఒక ప్రకటన చేస్తారు..?



ఆ ప్రకటన వినాలి అనే ఆలోచనతో పెద్ద సంఖ్యలో వాజేడుకు తరలివెళ్లినట్లు ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నారు.. ఈ రోజు నుంచి మాకు సంకేళ్లు తెగిపోయే అవకాశం ఉంది.. ఈ అవమానాల నుంచి బయటపడే అవకాశం ఉందని భావించారు. ఆయన శత్రువులు, మరో నేతలకు వర్గీయులుగా ఉన్న వారు కూడా ఈ దఫాతో మాకు ఇబ్బందులు ఉండవని, ఆయన పోతే మాకు తిరుగేలేదని భావించారు.. వారు కూడా చాలా ఆసక్తిగా ఎదురుచూశారు.. ఆయనే ప్రకటన చేస్తారో..? బయటకు పోయే ప్రకటనైతే పండుగ చేద్దామని భావించారు.. కానీ.. అక్కడ జరిగింది..అందుకు భిన్నం.. ఏంటది..?

**అనుకున్నదొక్కటి..అయినది మరొక్కటి**

వాజేడులో జరిగిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఏదో జరుగుతుందని ఊహించిన పార్టీ శ్రేణులకు, తెలుగు రాష్ట్ర ప్రజలకు మాజీ మంత్రి ఊహించని షాక్ నిచ్చారు..ఎవరినైతే చీదరించుకుంటా రని అనుకున్నారో, ఆయన్నే గొప్పగా తన ప్రసంగంలో కొనియాడారు. సీఎం కేసీఆర్ తోనే తెలంగాణ అభివద్ధి సాధ్యం, సీఎం కేసీఆర్ లేకుంటే ఒక్క అడుగు కూడా నా ఆశయం ముందుకు పడేది కాదని స్పష్టం చేశారు. ఓడిపోయి ఉన్న నన్ను పిలిచి మంత్రిపదవినిచ్చి, నేను అడిగిందల్లా ఇచ్చి, నన్ను నా ప్రజల వద్ద తలెత్తుకుని నిలబడేలా చేశారని, రాజకీయాల్లో ఓటమి, గెలుపులు సహాజమేనని అన్నారు. కానీ ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివద్ధి కావాలంటే కచ్చితంగా కేసీఆర్ లాంటి ముందుచూపు ఉన్న నాయకుడు, విజన్ ఉన్న నాయకుడు కావాలని తుమ్మల నాగేశ్వరరావు పొగడ్తలతో ముంచేత్తారు. నా లక్ష్యం గోదావరి నీళ్లను ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు అందించడం, అందుకే సీతారామ ప్రాజెక్టును తీసుకొచ్చాము. ఆయన అడగ్గానే నిధులిచ్చి పనులు ప్రారంభించే వరకు, పూర్తయ్యే వరకు వెంటబడుతున్నారంటూ సీఎం కేసీఆర్ పై ప్రశంసలు కురిపించారు. ప్రాజెక్టు నాలక్ష్యం ఆ ప్రాజెక్టు కోసమే కేసీఆర్‌తో కలిసి రాజకీయ సహజీవనం సాగిస్తున్న అంటూ తుమ్మల నాగేశ్వరరావు హాట్ కామెంట్ చేశారు.

**కార్యకర్తల్లో నిరాశ**

తుమ్మల నాగేశ్వరరావు కు పార్టీ మారే ఉద్దేశ్యం లేకపోవచ్చు..ఆయన కేవలం భోజనానికే వెళ్లాలని అనుకోవచ్చు.. కానీ బయట జరిగిన ప్రచారానికి, ఆయన ప్రసంగానికి అసలు సంబంధం లేదు. దీంతో కార్యకర్తలు, ఆయన అభిమానులు, తుమ్మల వర్గీయులు కొంత నైరాశ పడినట్లు తెలుస్తోంది. అధికారపార్టీలో ఉండి కూడా అవమానాలు ఎదుర్కోవడం, అక్రమ కేసుల పాలు కావడం, జైళ్లకు వెళ్లడం, హత్యలకు దారి తీయడం, బెదిరింపులకు గురికావడం, అడుగడుగున అవమానాలకు గురికావడంతో పార్టీ కార్యకర్తలు తుమ్మల నాగేశ్వరరావు పార్టీ మారితే బాగుంటుందని అందరు అనుకున్నారు. కానీ తుమ్మల ప్రసంగంతో వారి ఆశలు అడవాశలైయ్యాయి.. దీంతో తుమ్మల వర్గీయుల్లో కొందరు నిరాశచెందినట్లు తెలుస్తోంది. ఇంకేన్నాళ్లు ఈ అవమానాలు, ఇంకేన్నాళ్లు ఈ చీదరింపులు అన్నట్లుగా మదనపడుతున్నట్లు కనిపిస్తోంది.. ఇదే విషయాన్ని కొందరు చర్చించుకున్నట్లు సమాచారం. ఆయన ఎవరికి అర్థం కావడం లేదని ఆసహానం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

**కాంగ్రెస్ పార్టీలో చేరిక ఇక లేనట్లే..?**

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉందని రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో వాజేడులో జరిగిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో తన ప్రసంగం చూసిన తరువాత ఒకింత క్లారిటీ వచ్చినట్లే కనిపిస్తోంది.. ఆయన పార్టీ మారే ఉద్దేశ్యమే లేదని చెప్పకనే చెప్పాడు.. ముఖ్యంగా ఏ పార్టీలో అయితే చేరతారని అనుకున్నారో..? ఆ కాంగ్రెస్ పార్టీపై విమ్మర్శ చేశారు. దుమ్ముగూడెం ప్రాజెక్టును ఆగమాగం చేశారని, లేకుంటే ఆ ప్రాజెక్టుతో ఖమ్మం జిల్లా మరింతగా సస్యశ్యామలం అయ్యేదని అన్నారు. విజన్ ఉన్న నాయకుడు తెలంగాణకు సీఎం కావడమే మనందరి అదృష్టమని, ఆయనతోనే సీతారామ ప్రాజెక్టు పూర్తి కావడం, ఖమ్మం జిల్లా సస్యశ్యామలం కావడం ఖాయమని చెప్పారు. దీంతో తుమ్మల నాగేశ్వరరావు ఇప్పట్లో పార్టీ మారే ఆలోచనలో లేనట్లే కనిపిస్తోంది. అంతే కాదు కాంగ్రెస్ పార్టీలోకి అసలే వెళ్లే అవకాశాలు లేవనే చెప్పాలి.. తన ప్రసంగం చూసిన తరువాత ఈ సారి ఎన్నికల వరకు సీఎం కేసీఆర్ తోనే పయనించాలని భావిస్తున్నట్లుగా ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. చూడాలి మరీ తుమ్మల నాగేశ్వరరావు ఆలోచనలు ఏటువైపు దారి తీస్తాయో..? ఆయనతో నడుస్తున్న పార్టీ శ్రేణులు భవిష్యత్ లో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో..?

## జవ్వాజీ కుటుంబానికి పరామర్శించిన నామ

**ఖమ్మం, నవంబర్ 11(విజయం న్యూస్):** టీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం ఖమ్మంలో పర్యటించి, పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా నామ నెహ్రూ నగర్ లో నివాసం ఉంటున్న జవ్వాజీ



లక్ష్మణ్ రావు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. లక్ష్మణ్ రావు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలిసి నామ వారి కుటుంబసభ్యులైన రమేష్ తదితరులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, పార్టీ వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, కనకమేడల సత్యనారాయణ , తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరక్ష ఆస్పత్రిని సందర్శించిన నామ**

నెహ్రూనగర్ లో నూతన భవనంలో ఏర్పాటు చేసిన. శ్రీరక్ష ఆస్పత్రిని నామ శుక్రవారం సందర్శించారు. ఆస్పత్రి లో ఏర్పాటు చేసిన వివిధ విభాగాలను నామ సందర్శించి, పరిశీలించారు. నామ ఈ సందర్భంగా యాజమాన్యానికి కొన్ని సూచనాలు చేశారు. రోగులకు, పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించి పేరు తెచ్చుకోవాలని నామ ఆకాక్షించారు. నల్లమల వెంకటేశ్వరరావు, కనకమేడల సత్యనారాయణ, బాణాల వెంకటేశ్వర్లు, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్ తదితరులు నామ వెంట ఉన్నారు.

## మండలంలో పలు చెరువుల్లో చేప పిల్లలు పోసిన వైస్ ఎంపీపీ: కంచుగట్ల వీరభద్రం, సర్పంచ్ మరి మల్లారెడ్డి

**అశ్వాపురం నవంబర్ 11 (విజయం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాలు ప్రకారం అశ్వాపురం మండలంలోని మిట్టగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని తిగలచేరువు లో 24,000 వేల చాప పిల్లలు వేయడం మరియు తురుమలగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని చింతలచేరువు లో 36000 వేల చాప పిల్లలు మరియు తుమ్మల చెరువులో 8,70,000 వేల చాప పిల్లలు, 4,35,000 వేల రొయ్యల్లో పిల్లలు వదలడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చేపపిల్లల పెంపకం ముదిరాజ్ కుటుంబాలలో వెలుగు నింపింది అని తెలియ జేశారు. ఇలాంటి మరేన్నో మంచి కార్యక్రమాలు మన ప్రభుత్వం చేపడుతుంది.ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఫల్స్ అఫీసర్, యన్. కోటేశ్వరరావు,



సిబ్బంది భార్గవ్, రాంబాబు, నరేష్, రైతులు పాటి మన్మధ రెడ్డి, పగడాల రామిరెడ్డి, అనిల్,మంగరాజు,సర్పంచ్ లు పర్శిక. రాజమ్మ, ఇస్లావత్. కమల, ముత్య సొసైటీ కార్యదర్శి కుర్రం నరసింహారావు, కార్యదర్శి లు ఏ. ప్రావీకుమార్,సవలం.శాంతి, ముస్లిం మైనారిటీ మండల అధ్యక్షులు, షేక్.నయీమ్, యువజన విభాగం అధ్యక్షులు, గద్దల రామకృష్ణ, ప్రచార కార్యదర్శి, జూపల్లి కిరణ్,కె.డేవిడ్,జెన్నీ రాజశేఖర్, చుంచు రామ్మూర్తి, మర్రి.రాంబాబు, పందిరి రామ చంద్రయ్య. తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సహకారంతో ఉన్నత శిఖరాలు చేరుకోవాలి

- ఎమ్.పి.పి జలిపల్లి
- ఘనంగా ముస్లిం మైనారిటీ పాఠశాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అశ్వారావుపేట నవంబర్ 11( విజయం న్యూస్):** ప్రభుత్వం ఇస్తున్న సహకారాన్ని అందిపుచ్చుకొని,విద్యార్థులు ఉన్నత శిఖరాలు అందుకోవాలని అభిలాషించారు ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట లో ఉన్న తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల మరియు కళాశాల నందు జరిగిన మౌలానా అబ్దుల్ కాలమ్ ఆజాద్ పుట్టినరోజు వేడుకలు, ప్రతి ఏటా నవంబర్ 11న తెలంగాణ మైనారిటీ వెల్ఫేర్ డే కార్యక్రమానికి ముఖ్యాతిధిగా పాల్గొని ప్రసంగించారు.

మొదటి ఎడ్యుకేషనల్ మినిస్టర్ గా చేసిన మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జన్మదినంరోజు తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ డే గా జరుపుకోవడం ఆనందంగా ఉందని, తెలంగాణ రాష్ట్రంలో 208 మైనారిటీ పాఠశాలలు ఉన్నాయి అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మైనారిటీ విద్యార్థికి ఒక సంవత్సరానికి లక్ష 19 వేల రూపాయలు ఖర్చు పెడుతుందని విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలలో ఐదు రకాల భాషలలో విద్యను అందిస్తున్నారని,వాటిలో హిందీ,ఉర్దూ, ఇంగ్లీష్,అరబ్బీ,తెలుగు భాషలలో విద్యను అందిస్తున్నారని, తెలిపారు

**సమస్యలు అధిగమించడానికి సహకరించండి**

సమస్యలు ఉంటే అధిగమించడానికి తల్లిదండ్రులుగా మీ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు ముస్లిం మైనారిటీ సొసైటీ ప్రిన్సిపల్ సంగీత .పాఠశాల సిబ్బంది 24 గంటలు విద్యార్థులకు అందుబాటులో ఉంటూ విద్యార్థుల సమస్యలను తెలుసుకుంటూ మీ పిల్లలే మా పిల్లలు గా పని చేస్తున్నారని అన్నారు.భోజన విషయంలో గాని సెక్యూరిటీ విషయంలో గాని మెయింటినెన్స్ విషయం



లాగాని ఎలాంటి సమస్యల ఉన్న మా దృష్టికి తీసుకురావాలన్నారు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ గురించి మాట్లాడుతూ ఆయన ఎన్నో పుస్తకాలు రాయడం జరిగిందని అందులో "ఇండియా వింగ్స్ ఫ్రీడం" అనే పుస్తకం మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించింది అని 14 సంవత్సరాలు వరకు ఉచిత నిర్బంధ విద్య ఉండాలని, విద్య మన జన్మ హక్కు అని ,మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 1951 లోనే ఖరగ్ పూర్ లో ఐఐటి విద్యవిద్యాలయం స్థాపించి విద్య యొక్క ప్రాముఖ్యతను అప్పుడే తెలియజేశారన్నారు.

తెలంగాణ మైనారిటీ పాఠశాలలో బెస్ట్ ప్రిన్సిపల్ గా అవార్డు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. గత సంవత్సరం 2021- 22 కి పాఠశాలలో ఉత్తీర్ణతలో పదికి పది గ్రేడ్ పాయింట్లు సాధించామని అలాగే 2022- 23లో కూడా పది కి పది శాతం ఉత్తీర్ణత గ్రేడ్ పాయింట్ల సాధిస్తామని కార్పొరేట్ విద్యకు దీటుగా ఏమాత్రం తీసుపోని విద్యను అందించడం జరుగుతుందని తెలియజేశారు ఈ పాఠశాలలో చిన్న వయసులోనే ఖురాన్ మొత్తం చదివిన విద్యార్థినిలకు ప్రోత్సాహంగా బహుమతులు అందజేసారు విద్యార్థినులు చేసిన నృత్యాలు పిరమిడ్ ఆకారాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో, స్థానిక సర్పంచ్ అట్టం రమ్య. అశ్వారావుపేట ఎంపీటీసీ వేముల భారతి. నంద్రు జయభారతి. కో ఆప్షన్ సభ్యులు పాషా. తెలంగాణ ఉద్యమకారుడు ముబారక్ బాబా. ఆసిఫ్ ఆలీ రాఘవేంద్ర పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## "అను నిత్యం ప్రజల కొరకు"లో బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత

- 13 వ రోజు అనునిత్యం ప్రజలకు కొరకు కార్యక్రమం

**బూర్గంపహాడ్, నవంబర్ 11(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లో 13 వ రోజు అనునిత్యం ప్రజలకు కొరకు కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు సారపాక గ్రామపంచాయతీ పరిధిలోని మసీద్ రోడ్డు నుంచి సెంటర్ వరకు గల కాలనీ లో బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత,విస్తృతంగా పర్యటించారు ఉదయం 6 గంటల నుంచి కాలనీలలో పర్యటించి సమస్యలను ప్రజల ద్వారా గుర్తించారు త్రాగునీరు డ్రైనేజీ రహదారులు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు ప్రజలు జెడ్పిటిసి దృష్టికి తీసుకువెళ్లారు సమస్యల పరిష్కారం దిశగా సంబంధిత అధికారులతో జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత మాట్లాడారు సమస్యలను త్వరగారితిన పూర్తి చేయాలని ఆమె కోరారు.

పినపాక నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు, నియోజవర్గంలో మిగిలిపోయినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను రేగా కాంతారావు కృషితో,కోట్లాది రూపాయల నిధులు మంజూరు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నారన్నారు.వారి సహకారంతో అనేక గ్రామాలకు సిసి రోడ్లు బీటి రోడ్ల నిర్మాణం, కల్వర్టులు బ్రిడ్జిలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, ప్రజల దగ్గరికి వెళ్లి వారితో కాసేపు ముచ్చటించారు నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మగా అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు.గ్రామాలలో ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సహకారంతో పరిష్కరప్రజా సమస్యలు పరిష్కారం లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్ని మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించి భవిష్యత్తు కాలంలో ఎలాంటి సమస్యలు లేకుండా సత్వర చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ప్రజలకు ఇబ్బందులు లేకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు, ప్రజల అభివృద్ధి కోసమే నిరంతరం పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు అండగా ఉండాలని అన్నారు.గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని మిషన్ భగీరథ ద్వారా తాగునీరు ప్రభుత్వం అందిస్తుంది అన్నారు రైతుబంధు రైతు బీమా లాంటి పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు, భారతదేశంలో మరే రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలకు



24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్,సారపాక టౌన్ అధ్యక్షులు కునకంచి శ్రీను, పినపాక నియోజకవర్గ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లకోటి పూర్ణ చందర్, కార్మిక విభాగము మర్రి సాంబిరెడ్డి,విరంరెడ్డి సతీష్,బాలి శ్రీహరి, ప్రధాన కార్యదర్శి తిరుపతి ఏసోబు, ఉప అధ్యక్షుడు సట్టు అంజనేయులు, బిఆర్ స్ పార్టీ నాయకులు బెజ్జంకి కనక చారి , మాజీ ఎంపీటీసీ బిక్షపతి, మండల మహిళా అధ్యక్షురాలు లలిత,నక్క రమాదేవి, మాజి ఎంపీటీసీ దాసరి వెంకటరమణ, చుక్కపల్లి బాలాజీ, దాసరి మోహన్,సాయిబాబు,కాకాని రాంబాబు,కర్రి నాగేశ్వరరావు, తుపాకులు రవి కుమార్, అరుణ్ ప్రసాద్,పంగి సురేష్, నాగ్ రవి నాగ్ సురేష్, అశోక్, ధారా నరసింహారావు, దారా వెంకటరాములు, రెడ్డి పోగు రవి,రమేష్,భూక్య కృష్ణ, ముడ్.మని, ములకలపల్లి ప్రసాద్, రాయల నరేంద్ర,గొడ్ల రాజు,నాగ్ రవి, ఫోటోగ్రాఫర్ సురేష్, సోను, చెలికాని శివరామకృష్ణ, చింతా పృద్వి,ప్రేమ్, రాజేష్, నాగ్. సందీప్, వెంకటేశ్వర్లు, వరప్రసాద్, రంజిత్ ,ఏసు చింటూ, దానియల్, మహేష్, నారాయణ, అజయ్,వేణు, రాజేష్, జానీ, మహేష్, బలరాం,ఆకాష్,మహేష్,రమేష్,సందీప్పలువురు అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## క్వింటా పత్తి ధర 15 వేలు నిర్ణయించాలి

**ఏన్కూరు, నవంబర్ 11(విజయం న్యూస్):** క్వింటా పత్తి ధర 15 వేల రూపాయలు నిర్ణయించాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపందా నాయకులు కోరారు. ఈ మేరకు గురువారం స్థానిక మార్కెట్ కమిటీ అధికారులకు వినతిపత్రం అందజేశారు. తోకల్లో మోసాలను అరికట్టాలని రైతులకు మార్కెట్లో సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ ఏడాది అధిక వర్షాల వలన పంటలు దెబ్బతిని దిగుబడి తగ్గాయని, రైతులు నష్టపోయారని, ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.వెంకటేశ్వర్లు, ఎస్ కె.లాల్ మియా, రమేష్, కొండాలు, నరసింహారావు, లక్ష్మీ, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డుకు ఎంపికైన శివమణి

**అశ్వాపురం, నవంబర్ 11, (విజయం న్యూస్):** అశ్వాపురం మండలంలోని మల్లెల మడుగు గ్రామానికి చెందిన తాళ్లూరు శివమణి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జాతీయ అవార్డు కు ఎంపికైంది. ఈ అవార్డును ఢిల్లీలో ఈనెల 13న అందుకోనున్నది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డుకు ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తుంది.



## పొంగులేటి శ్రీనన్నతోనే నా ప్రయాణం

- కేజీ మల్లెల గ్రామ కింగ్..గడిపత్రి శ్రీనివాసరావు


**వేంసూర్ నవంబర్11 (విజయం -న్యూస్):** పేద ప్రజల గుండెచప్పుడు,నా అభిమాన నాయకుడు,ఖమ్మం జిల్లా మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీసుకునే నిర్ణయం ప్రకారం జయలక్ష్మి పురం,చుట్టు ఉన్న



నాలుగు మేజర్ పంచాయతీల ప్రజలు, శ్రీనన్న తీసుకుననే నిర్ణయం ప్రకారం నడుచు కుంటామని,ఆయన మాటే వేద వాక్కుగా అమలు చేస్తామని,శుక్రవారం నాడు పొంగు లేటి నీ కలిసిన సందర్భంలో తెలియపరచ డం జరిగింది.

## శ్రీవారిని దర్శించుకున్న సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

**సత్తుపల్లి నవంబర్ 11(విజయం న్యూస్):** సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీర య్య తన కుటుంబ సమేతంగా కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారిని దర్శించుకు న్నారు.నైవేద్య విరామ సమయంలో తిరుమ



లవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకొని మొక్కులని చెల్లించుకున్నరు. అనంతరం వేద పండితులు ఎమ్మెల్యే దంపతులకు ఆశీర్వ చనం అందించగా,టీటీడీ అధికారులు స్వామివారి శేషపట్టు వస్త్రాలు,తీర్థప్రసాదాలను అందజేశారు.స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే సండ్ర తెలిపారు.

## చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్

**పెనుబల్లి నవంబర్11 (విజయం -న్యూస్):** పెనుబల్లి మండలం,లంకసాగర్ పిహెచ్ సి పరిధిలోని,టేకులపల్లి గ్రామంలోని పంచాయ తీ ఆఫీస్ నందు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ శాంతారాణి ముఖ్య




అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు ప్రబలుతు న్న వ్యాధులపై, అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ప్రతి ఒక్కరు కూడా పరిశుభ్రత ను పాటించాలని,మంచి ఆహారపు అలవాట్లు కలిగి ఉండాలని తెలియజేశారు.ప్రతి ఒక్కరు ఆరు నెలలకు ఒకసారి రక్త పరీక్షలు చేయించుకోవాలని,గ్రామ ప్రజలు అందరకుడా రెండు దోసుల వ్యాక్సిన్ తప్పకుండా వెపించు కోనీ,మాస్క్ దరిస్తూ,భౌతిక దూరం పాటించాలి అని తెలియజేసారు. క్యాంప్ కీ వొచ్చిన ప్రతి ఒక్కరిని పరీక్షించి మందులు అందచేశా రు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శాంతారాణి, గ్రామ సర్పంచ్ జయమ్మ,సుపర్ వైజర్ నిరోశ, లింక్ వర్కర్ అనిల్ కుమార్,సుధారాణి,పం చాయతీ సెక్రెటరీ పుష్పరాణి, ఏఎన్ఎమ్ శాంతమ్మ,నాగమణి,ఆశాలు వెంకటలక్ష్మి, మహాలక్ష్మి, వెంకటపద్మ,రేణుక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ వైద్యశాలకు క్యాజువాలిటీ బెడ్ వితరణ

- కైపు శ్రీనివాసరెడ్డి, సంజీవరెడ్డిల మాతృమూర్తి కైపు ఈశ్వరమ్మ జ్ఞాపకార్థం వితరణ

**బూర్గంపహాడ్,నవంబర్ 11(విజయం న్యూస్):** బూర్గంపహాడ్ ప్రభుత్వ వైద్యశాలకు సంజీవరెడ్డి పాలెం గ్రామానికి చెందిన కైపు శ్రీనివాసరెడ్డి, సంజీవరెడ్డి ల మాతృమూర్తి కైపు ఈశ్వరమ్మ జ్ఞాపకార్థం క్యాజువాలిటీ బెడ్ ను శుక్రవారం స్థానిక సర్పంచ్ సిరిపూర్ స్వప్న చేతుల మీదుగా ప్రభుత్వ వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ నవీన్ కు అందజేశారు.సుమారు 25000 రూపాయలు విలువ విలువ గల క్యాజువాలిటీ బెడ్ ను వితరణ గా అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ అనిత,స్థానిక వార్డు సభ్యులు దేగల ధర్మయ్య ప్రవీణ్ ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతతోనే ఆరోగ్యం

- కూసుమంచి పీహెచ్ సీ డాక్టర్ శ్రీనివాస్

**(కూసుమంచి -విజయం న్యూస్):** వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చునని కూసుమంచి పీహెచ్ సీ డాక్టర్ బీ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కూసుమంచి ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసీ చైర్ పర్సన్ ఎస్కే మైమున అధ్యక్షతన జరిగిన వ్యక్తిగత పరిశుభ్రత అవగాహన కార్యక్రమంలో డాక్టర్ పాల్గొని మాట్లాడారు. చేతులు శుభ్రం చేసుకోకుండా





భోజనం చేయడం ద్వారా ఎన్నోరకాల ఆరోగ్య సమస్యలు ఎదురవుతా యన్నారు. ముఖ్యంగా పిల్లలు ఇంటి దగ్గర, పాఠశాలల్లో ఆడుకోవడంతో గోళ్లలోకి మట్టి చేరుతుందని సరిగా చేతులు శుభ్రం చేసుకోకపోతే ఆహారం తీసుకొనే సమయంలో అవి కడుపులోకి చేరి వివిధ రకాల జబ్బులకు దారి తీస్తాయన్నారు. నులి పురుగులు ఏర్పడి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపు తాయని వివరించారు. పిల్లల్లో ఎదుగుదలపై కూడా దీని ప్రభావం ఉంటుం దని వివరించారు. అందుకే చేతుల పరిశుభ్రతతో ఆరోగ్యంగా ఉంటారన్నారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తి గత పరిశుభ్రతతోవ్యాధులకు దూరంగా జీవించ వచ్చునన్నారు. ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజ లవణాలు సమపాళ్ళలో శరీరానికి లభించినప్పుడే పోషకాహారం తీసుకున్నట్టు లెక్క అన్నారు. సమయానికి ఆహారం, సమతుల ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి శ్రేయస్క రమన్నారు. ముఖ్యంగా పిల్లల ఎదుగుదలకు, కౌమారదశలో ఉన్నవారి శారీరక వికాసానికి సమతుల ఆహారం ప్రధానమన్నారు. విటమిన్లు, ప్రోటీన్లు సమపాళ్ళలో తీసుకోకపోవడం ఎదుగుదలలో, ఆరోగ్య పరిరరక్షణలో ప్రభావం చూపుతుం దన్నారు. అందుకని అన్ని వయసుల వారు ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల ఆహారం తీసుకోవాలన్నారు. విటమిన్ల ఆవశ్యకతను వివరించారు. చేతుల కడుక్కునే విధానాన్ని వివరించారు. ఉన్నత చదువులకు వెళ్తున్న డాక్టర్ శ్రీనివాస్‌ను పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల ప్రధానోపాధ్యాయుల రేల విక్రంరెడ్డి, హెల్త్ సూపర్ వైజర్ విజయభారతి , ఏఎన్ఎం ఎన్ వసంత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

**తల్లాడ నవంబర్ 11 విజయం న్యూస్:** ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం తల్లాడ మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా మిట్టపల్లి, అన్నారుగూడెం, పినపాక గ్రామాల్లో పలు కుటుంబాలను పరామర్శించారు. బాధిత కుటుంబాలకు భరోసా కల్పించి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి రమేష్, లక్ష్మీనారాయణ, కొనిజర్ల ఎంపీపీ



గోసు మధు, వైరా జెడ్పీటిసి నంబూరు కనకదుర్గ, స్థానిక నాయకులు ఎర్రి నరసింహారావు, అన్నారు గూడ ఎంపీటీసీ గోవిందు విజయమ్మ, మాజీ ఎంపీ టీసీ తాళ్ల జోసెఫ్, నాయకులు పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు ట్రాక్టరు, గోవిందు నరసింహారావు, షేక్ యాకుబ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందరికీ చేరాలి

**అశ్వాపురం నవంబర్ 11 (విజయం న్యూస్):** ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగ కాంతారావు ఆదేశాల మేరకు అశ్వాపురం మండల పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ మరియు నియోజకవర్గ విభజన విభాగం అధ్యక్షులు మండల యువజన విభాగం



ఇన్చార్జి మట్టుపల్లి సాగర్ యాదవ్ సూచన మేరకు పలు గ్రామాల్లో నియమించిన గ్రామ యోజన కమిటీ సభ్యులతో రేగ భరోసా కార్యక్రమాన్ని నిర్వహించాలని గ్రామంలో ప్రతి ఒక్క కుటుంబానికి వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న పథకాల గురించి ప్రతి ఇంటికి వివరించి నియోజకవర్గ వ్యాప్తంగా స్థానిక శాసనసభ్యులు రేగా కాంతారావు చేస్తున్న అభివృద్ధి పనులను గ్రామంలోని ప్రజలకు తెలియపరుస్తూ అలాగే గ్రామంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి తెలుసుకొని తమ దృష్టికి తీసుకువస్తే మండల బిఆర్ఎస్ పార్టీ సహకారంతో మన రేగ కాంతారావు దృష్టికి తీసుకువెళ్లి ఆ యొక్క సమస్యలను కావలసిన విధంగా పరిష్కారం చేస్తామని తెలియజేస్తూ గ్రామంలోని యూత్ కమిటీ సభ్యులు రేగభరస కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ఇలాంటి ఇంకెన్నో మంచి కార్యక్రమాలు చేస్తూ రాబోయే ఎన్నికల్లో మన రేగా కాంతారావు గెలుపుకై మనమందరం ఒకే విధంగా కృషి చేయాలని గెలుపుకి ముందడుగులో మనం ఉండాలని ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పార్టీ సీనియర్ నాయకులకు మరియు యువతకు ప్రజాప్రతినిధులకు,అందరికీ తెలియపరచడం జరిగింది.







# నవంబర్ నెలాఖరు వరకు
# పోడు భూముల సర్వే, గ్రామసభలు పూర్తి చేయాలి

- రాష్ట్ర స్త్రీ-శిశు, గిరిజన సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్
- ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలి
- ధరణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి
- పోడు భూముల సర్వే, ధరణి దరఖాస్తులు తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి

**ఖమ్మం, నవంబర్ 11(విజయం న్యూస్):** నవంబర్ నెలాఖరు వరకు పోడు భూముల సర్వే పూర్తి చేసి, గ్రామ సభలు, డివిజన్ సభలు , జిల్లా సభలు పూర్తి చేయాలని రాష్ట్ర స్త్రీ-శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పోడు భూముల సర్వే ,ధరణి దరఖాస్తులు తదితర అంశాల పై, రాష్ట్ర సిఎస్ సోమేశ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్ లు, ఎస్పీలతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పోడు భూముల సర్వే ప్రక్రియ పకడ్బందీగా పూర్తిచేయాలని, ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజల సందేహాలు నివృత్తి చేస్తూ కట్టుదిట్టంగా సర్వే పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. డిసెంబర్ నెల మొదటి వారంలో అర్హులైన వారికి ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు అందించేందుకు సీఎం కేసీఆర్ నిర్ణయించారని, నెలాఖరు వరకు పోడు భూముల సర్వే, గ్రామ, డివిజన్, జిల్లా స్థాయి సభల నిర్వహణ పూర్తి చేయాలని మంత్రి అన్నారు.

జిల్లాలలో ఎట్టి పరిస్థితులలో నూతన అటవీ భూముల ఆక్రమణకు అనుమతించరాదని, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. భవిష్యత్తులో అటవీ భూమి ఆక్రమణకు గురికాకుండా గ్రామ సభల్లో తీర్మానం చేయాలని మంత్రి తెలిపారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు భూ సర్వే పనులు, గ్రామసభల నిర్వహణ పూర్తి కావాలని, దీని కోసం రాష్ట్ర సిఎస్, అటవీ శాఖ ఉన్నతాధికారులు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తారని మంత్రి తెలిపారు.

అనంతరం సిఎస్ సోమేష్ కుమార్ పోడు భూముల సర్వే ప్రక్రియ పురోగతిపై జిల్లాల వారీగా రివ్యూ నిర్వహించారు. ధరణి టిఎం 33 మాడ్యులలో పెండింగ్ దరఖాస్తుల పురోగతి పై జిల్లాల వారీగా సమీక్షించారు. ధరణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సిఎస్ కలెక్టర్లను ఆదేశించారు. సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ యాక్ట్ 2007 ను అమలుచేయాలన్నారు. ఈ యాక్ట్ ననుసరించి వచ్చిన అర్జీలను నిర్ణీత కాలంలోగా పరిష్కరించాలన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో హైదరాబాద్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లాలో వచ్చిన 18295 దరఖాస్తులు, 42,409.11 ఎకరాలలో హక్కులు కొరకు వచ్చినట్లు తెలిపారు. ఇప్పటివరకు 2398 దరఖాస్తులు పరిశీలించినట్లు ఆయన అన్నారు. నవంబర్ 20 నాటికి సర్వే పూర్తికి చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. రెవెన్యూ, అటవీశాఖ పోలీస్ శాఖ అధికారులతో అవగాహన కల్పిస్తున్నట్లు, నూతన అటవీ ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ అన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు డిసిపి డా. షబరీష్, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కృష్ణా నాయక్, ఆర్డీవో సూర్యనారాయణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చిమ్మపూడిలో డీవైఎఫ్ఐ రాష్ట్ర నేత రమేష్‌ను పరామర్శించిన జావిద్

- ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్న కాంగ్రెస్ నేత
- ఎంపీపీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**(రఘునాథపాలెం-విజయంన్యూస్):** చిమ్మపూడి గ్రామంలో వైస్ ఎంపీపీ దాడిలో గాయపడిన, డివైయఫ్ఐ రాష్ట్ర సభ్యులు చింతల రమేష్ ని ఖమ్మం నగర అధ్యక్షులు, పీసీసీ మెంబర్ మహ్మద్ జావిద్ పరామర్శించారు. దాడి జరిగినట్లు తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు తన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. జరిగిన సంఘటన విషయంలో బాధపడు తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జావిద్ మాట్లాడుతూ చింతల రమేష్ చిమ్మపుడి గ్రామంలో అనేక రకాల ప్రజా సమస్యలపై, విద్యార్థుల, యువకుల సమస్యపై పోరాడుతున్న డి. వై. యఫ్.ఐ జిల్లా సహాయ కార్యదర్శి,రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్‌పై సమస్యపై ప్రశ్నిస్తున్నాడని జీర్ణించుకోలేక,



అహంకారంతో అతని పై దాడి చేశారని ఆరోపించారు. అలాగే వెంటనే వైస్ ఎంపీపి పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో కమిషనరేట్ కార్యాలయ ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో 8 వ డివిజన్ కార్పొరేటర్ లకవాత్ సైదులు, 5వ డివిజన్ కార్పొరేటర్ పల్లెబోయిన చంద్రం, ఏలూరి రవికుమార్, రెంటాల ప్రసాద్, బోయిన వెంకట నరసయ్య, కోటపాడు సర్పంచ్ బాతుల సుధాకర్, కొంతేముక్కుల నాగేశ్వర్ రావు, మారం కరుణాకర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జోనాబోయినపాపయ్య, గ్రామ మాజీ అధ్యక్షులు ఏలమారెడ్డి వెంకట్ రెడ్డి, గ్రామ ఉప అధ్యక్షులు కనతల వెంకన్న, తిరుమల భద్రా రెడ్డి, అల్లు వెంకట్ రెడ్డి, కోటేరు నర్సిరెడ్డి, మరకల సంజీవ్ రెడ్డి, పావురాల వెంకన్న, లింగాల వెంకట్ రెడ్డి, భాగం గురవయ్య, గోవర్ధన్, యాదగిరి, బొడపట్ల శ్రీను, తది తరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులు జోకర్లుగా తయారయ్యారు

- కమ్యూనిస్టులపై బిజెపి నేతల ధ్వజం
- నరేంద్రమోదీ ని అడ్డుకునే నైతిక హక్కు లేదు
- తెల్దారుపల్లిలో హత్య కేసు విచారణ సీబీఐకి అప్పగించాలి
- విలేకర్ల సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ

**ఖమ్మంప్రతినిధి, నవంబర్ 11(విజయంన్యూస్):** సీపీఎం, సీపీఐ నేతలు కమ్యూనిస్టులు జోకర్లుగా తయారు అయ్యారని, ప్రజల పక్షం అను చెప్పుకుంటూనే పాలక పక్షంతో పొత్తులు పెట్టుకుంటూ రాష్ట్రాన్ని, దేశాన్నిదొరలకు, గడీలకు తాకట్టు పెట్టేస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ ఆరోపించారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ పార్టీతో పొత్తు లేదని పోతుపెట్టుకున్నారన్నారని ఆరో పించారు. హత్యా కేసు నుండి తప్పించుకునేందుకే తమ్మినేని వీరభద్రం, కునంనేని సాంబశివరావులు కెసిఆర్ కాళ్ళవద్ద మొకరిల్నారని ఆరోపిం చారు. సీపీఎం, సీపీఐ పార్టీలు ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు సమస్యలపై పోరా టాలు చేసే పార్టీ లు కెసిఆర్ పార్టీకి తొత్తు గా మారడం సిగ్గు చేటని ఆరోపించారు. దేశ ప్రధాని హెూదాలో తెలంగాణ రాష్ట్ర బాగోగుల కోసం రామగుండంలో ఎరువుల పరిశ్రమ ప్రారంభానికి వస్తుంటే సీపీఎం, సీపీఐ పార్టీ నాయకులకు ఏం నొప్పి వచ్చిందో అర్థం కావడం లేదని ఆరోపించారు.

దేశ ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను అడ్డుకుంటమని ప్రకటించడాన్నితీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రజలు కూడా ముక్తకంఠంతో ఖండిస్తున్నారని అన్నారు. తెలంగాణ లో ఎరువుల కొరతను నియంత్రణ జరిగే ఛాన్స్ నీ కమ్యూనిస్టుల అడ్డుకుంటారా? అని ప్రశ్నించారు. ప్రస్తుతం కమ్యూనిస్టుల పరిస్థితి ఎలా ఉందంటే బ్రోకర్లకంటే హీనంగా మారిపోయారని, పదవులు, పైసల కోసం పార్టీని దొరల మోకాళ్ల వద్ద పడేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి కమ్యూనిస్టులను ఎవరు కోరుకోలేదని, నాటి కమ్యూనిస్టులకు, నేటికమ్యూనిస్టులకు నక్కకు నాగలోకానికి ఉన్నతేడా ఉందన్నారు. ప్రజలను నిలువున మోసం చేస్తున్న కేసీఆర్ ను వ్యతిరేకించాల్సింది పోయి, కష్టాల్లో ఉన్న ప్రజలను వదిలేసి దొరల సంకలో చేరడమేంటని ఆరోపించారు. నరేంద్రమోడీ రాష్ట్ర ప్రయోజనార్థం తెలంగాణలో పర్యటిస్తున్నారని, రాబోయే రోజుల్లో తెలంగాణకు ఏవిధంగా అభివద్ది



పథకాలను ప్రజలకు అందిస్తారో చెప్పబోతున్నారని అన్నారు. అలాంటి మంచి పర్యటనను, ప్రజలకు ప్రయోజనం చేకూరే పర్యటనను సీపీఎం, సీపీఐ నాయకులు ఎలా అడ్డుకుంటారో..? ప్రజలకు సమాధాన మివ్వాల్సి ఉంటుందన్నారు.


సీపీఎం, సీపీఐ డ్రామాలను ప్రజలందరు గమనిస్తూనే ఉన్నారని, ఏ ఒక్కరిని వదిలే ప్రసక్తే లేదన్నారు.ఎంతమంది అడ్డుకున్న నరేంద్రమోదీ పర్యటనను ఆపలేరని, సీఎం కేసీఆర్ జుట్టుపీక్కోవాల్సి వస్తుందన్నారు. తెల్దారుపల్లి గ్రామంలో జరిగిన తమ్మినేని క్రిష్ణయ్య హత్య కేసు ఇప్పటి వరకు పురోగతి లేదని, ఆ కేసును మాఫీ చేసేందుకు తమ్మినేని వీరభద్రం తన స్వంత నిర్ణయంతో సీఎం కేసీఆర్ కు దగ్గరైయ్యారని, పొత్తు పెట్టుకుంటున్నారని ఆరోపించారు. టీఆర్ఎస్ పార్టీలతో పొత్తు కార్యకర్తలకు అసలు ఇష్టం లేదని, అయినప్పటికి కేసు నుంచి బయటపడేందుకు పొత్తు అనే నాటకానికి తెరలేపిన తమ్మినేని వీరభద్రం సంగతి రాబోయే రోజుల్లో ప్రజలే తెలుస్తారని అన్నారు. కచ్చితంగా ప్రభుత్వానికి దమ్ము ధైర్యం ఉంటే తెల్దారుపల్లి హత్య కేసును సీబీఐ కి అప్పగించాలని కోరారు. రామగుండంలో జరిగే ప్రధాని లైవ్ ప్రోగ్రామ్ ను ఖమ్మం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లలో రైతులు, ప్రజలు చూసే తరహాలో ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్యామ్ రాథోడ్, వెంకటనారాయణ యాదవ్, అనిత, భద్రం, గుప్తా, నాగేశ్వరరావు తదితరులు హాజరైయ్యారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటం...

**మణుగూరు నవంబర్ 11 (విజయం న్యూస్):** బిటిపిఎస్ యాజమాన్యం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు విమర్శించారు. నవంబర్ 11 ఆయన రామానుజవరం కొండాయి గూడెం ప్రాంతాలలో గోదావరి పరివాహక ప్రాంతాన్ని స్థానిక రైతులు జాలర్లతో కలిసి సందర్శించారు . ఈ సందర్భంగా సీతారామరాజు మాట్లాడుతూ భద్రాద్రి, ధర్మవరం పవర్ స్టేషన్ సంబంధించిన బొగ్గు మండించిన బూడిదను గోదావరి నదిలో వదలడం వల్ల చేపలు చనిపోయి మత్స్యకారులు జీవనోపాధిని కోల్పోయి రోడ్డున పడుతున్నారని. చేపల వేటకు వెళ్ళినప్పుడు నీటిలో దిగడం వల్ల అనేక చర్మ వ్యాధులు వస్తున్నాయని ఆ నీటిని తాగిన పశు వులు సైతం రోగాల బారినపడి మృతి చెందుతున్నాయని .అదేవిధంగా మిషన్ భగీరథ పైప్ లైన్ ల ద్వారా గోదావరి నీటిని తాగుతున్న ప్రజలు ఊపిరితిత్తులు మూత్రపిండాలు క్యాన్సర్ వ్యాధులతో అనారోగ్యం పాలై మృతి చెందుతున్నారని రామానుజవరం కొండాయి గూడెం ప్రాంతంలో గోదావరి లో బూడిద మేటగా వేయడం వల్ల రైతుల పొలాలకు నీటిని





పెట్టుకునే అవకాశం లేకుండా పోయిందని బి టి బి ఎస్ యజమాన్య నిర్లక్ష్య వైఖరి మూలంగా స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని. గతంలో తాము దీనిపై బీటీపీఎస్ అధికారులకు విన్నవించిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి దీనిపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనకు శ్రీకారం చుడతామని అదేవిధంగా గ్రీన్ ట్రిబ్యునల్ పర్యావరణ శాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.



# గిరిజనుల హక్కులను "బిజెపి"కాలరాయాలని చూస్తుంది

- సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు

(ఖమ్మం రూరల్-విజయం న్యూస్): గిరిజనుల హక్కులు కాలరాయాలనే కుట్రలో భాగంగా ద్రౌపది ముర్మును రాష్ట్రపతిగా "బిజెపి" నియమించిందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు విమర్శించారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం పెద్ద తండా గ్రామంలోని( గిస్కానగర్)లో గిరిజన సమైక్య జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని బానోత్ భరత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా భాగం మాట్లాడుతూ... దేశంలో బిజెపి ప్రభుత్వ ఉన్మాదాలు పెట్రేగిపోతున్నాయని మతోన్మాదాలను సృష్టిస్తూ ప్రజల మధ్య ఐక్యతకు విఘాతం కలిగించడమే లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వీరి వల్ల గిరిజన సమాజానికి కూడా పెనుముప్పు పొంచి ఉందని హక్కుల కాలరాసే కుట్రలో గిరిజన మహిళ ద్రౌపది ముర్మును పావుల వాడేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజన హక్కులను కాలరాశి గిరిజన మహిళ రాష్ట్రపతిగా ఉండి కూడా సహకరించిందంటే ఇది సరైనదే అని నమ్మించేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. గిరిజనులంతా ఐక్యమై ఈ కుట్రను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్,గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర రామ్మూర్తి నాయక్ , గిరిజన మహిళా సమైక్య నాయకురాలు విజయభాయి , గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి బోడ వీరన్న, జిల్లా సమన్వయ కార్యదర్శి బానోతు రామకోటి, జిల్లా ఉపాధ్యక్షుడు పాల్తియా శ్రీను, గిరిజన సమైక్య టీచర్స్ జిల్లా నాయకుడు బాలాజీ ,మండల కార్యదర్శి అజ్మీర కిషన్ నాయక్, మండల సమితి సభ్యులు గడ్డా నాయక్, తారాచంద్ నాయక్, మూడు రామ్మూర్తి నాయక్, జగన్, ఎంపీటీసీ బానోతు రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు

# జాతీయ అక్షరాస్యత దినోత్సవ స్ఫూర్తితో నిరుపేద విద్యార్థులను ప్రోత్సహించుదాం

- సింగరేణి వైద్యులు డాక్టర్ పి శేషగిరిరావు.

మణుగూరు నవంబర్ 11: జాతీయ అక్షరాస్యత దినోత్సవ స్ఫూర్తితో నిరుపేద విద్యార్థిని, విద్యార్థులను విద్యాభ్యాసానికి ప్రోత్సహించాలని సింగరేణి వైద్యులు సామాజిక కార్యకర్త డాక్టర్ పి శేషగిరిరావు అభిప్రాయపడ్డారు. శుక్రవారం ఉదయం మణుగూరు మండలంలోని రహదారి సౌకర్యం కూడా సరిగ్గా లేని



మారుమూల గిరిజన గ్రామం బుగ్గ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. ప్రాథమిక విద్యతోపాటు అంగన్ వాడి కేంద్రంలో చదువుతున్న చిన్నారులతో కొద్దిసేపు గడిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ అక్షరాస్యత దినోత్సవ ప్రత్యేకతను విద్యార్థులకు బోధించారు. అదేవిధంగా అన్ని సామాజిక కార్యక్రమాలలో కన్నా విద్యాదానం మిన్న అని అన్నారు. మారుమూల ఏజెన్సీ గిరిజన ప్రాంతాలలో సైతం ప్రభుత్వం పాఠశాలలు నిర్వహించడం అభినందనీయమని రహదారులు ఇబ్బందిగా ఉన్న ప్రతిరోజు పాఠశాలకు వెళ్లి విద్యార్థిని విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించడం ఉపాధ్యాయుల సేవలు కూడా ప్రశంసనీయమన్నారు. ఇలాంటి నిరుపేద మరియు గిరిజన విద్యార్థులకు ప్రభుత్వంతోపాటు సామాజిక సేవా కార్యకర్తలు స్వచ్ఛంద సంస్థలు కూడా ఎంతో కొంత సహకారం అందించే కార్యక్రమాలు చేస్తే బాగుంటుందని అన్నారు .ఈ కార్యక్రమంలో సింగరేణి సేవా సమితి సభ్యులు నా సర్ పాషా, ఉపాధ్యాయులు గాంధీ, కుంజా ఉమారాణి, ఆయమ్మ లక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే బిజెపి ధ్యేయం

- జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్

(ఖమ్మం-విజయం న్యూస్): రైతు సంక్షేమమే బీజేపీ లక్ష్యమని జిల్లా కార్యదర్శి నున్నా రవికుమార్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారతీయ జనతాపార్టీ కేంద్రంలో అధికారం చేపట్టిన ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి అమలుపరుస్తున్నారని తెలిపారు. వాటిలో ప్రధానంగా రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని తెలిపారు.



ఇకపై తెలంగాణాలో రైతన్నల కల నెరవేరనుందని, యూరియా కొరత తీర్చేందుకు దేశియంగా ఉత్పత్తి పెంచే దిశగా అడుగులు వేసిన కేంద్రం ప్రభుత్వం..తెలంగాణలో రామగుండం ఫర్టిలైజర్ అండ్ కెమికల్ లిమిటెడ్ పునరుద్దించేందుకు రేపు రైతులకు సంబందించిన ఎరువుల కర్మాగారం జాతికి అంకితం చెయ్యనున్నారు. రైతుల జీవితంలో మంచి తరుణం తెచ్చింది మన నరేంద్రమోడీ ప్రభుత్వం..రైతులకు సమృద్ధిగా నాణ్యమైన యూరియా అందించటం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా 5 ఎరువుల కర్మాగారలు తో పాటుగా మన రామగుండం ఫర్టిలైజర్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ ప్రారంభించి జాతికి అంకితం చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రైతులకు భారీ సబ్సిడీ తో యూరియా అందుబాటులో తెస్తున్న కేంద్ర ప్రభుత్వం..తెలంగాణ నుండి ఇతర రాష్టాలకు యూరియా సరఫరా చేసే దిశగా బిజెపి ప్రభుత్వం చేసిందన్నారు. ఈ కర్మాగారం పున:నిర్మించడంతో 5000వేల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా 2000వేల ఉద్యోగాలు వల్ల ఉపాధి లభిస్తుందన్నారు. నాణ్యమైన పంట తో రెట్టింపు ఆదాయం, రైతేరాజు రేపు తెలంగాణలో రామగుండం ఎరువులు కర్మాగారం నరేంద్రమోడీ జాతికి అంకితం చేస్తారని తెలిపారు. ఈ సందర్బంగా రాష్టంలోరైతులనుద్దేశించి మంచి సందేశం ఇస్తున్నారని తెలిపారు. కొత్తగూడెం నుండి సత్తుపల్లి కి గూడ్స్ రైలు ను రామగుండం నుండి రిమోట్ ద్వారా ప్రారంభిస్తున్నారని తెలిపారు.6000 కోట్ల రూపాయల తో 4 జాతీయ రహదారులను శంకుస్థాపన చేస్తున్న ఈ కార్యమాన్ని పాలేరు నియోజకవర్గ కేంద్రం పాలేరు లో స్థానిక బీవీ రెడ్డి పంక్షన్ హాల్ నందు లైవ్ స్క్రీన్ ఏర్పాటు చేస్తున్న సందర్బంగా నియోజకవర్గం లోప్రతి మండలం నుండి రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.





# చదువుతోనే సమాజంలో గుర్తింపు

- బిడ్డల భవిష్యత్ కు విద్యే పునాది
- ఆజాద్ రచనలతో సమాజం ప్రభావితం
- కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు సముచిత స్థానం
- జాతీయ విద్యా దినోత్సవంలో ఎంపీ నామ నాగేశ్వరరావు

ఖమ్మం, నవంబర్ 11(విజయం న్యూస్): తల్లిదండ్రులు తమ బిడ్డల్ని ఉన్నత చదువులు చదివించి, వారి బంగారు భవిష్యత్ కు గట్టి పునాది వేయాలని టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని తెలంగాణా మైనార్టీస్ రెసిడెన్సియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్ట్యూషన్స్ సొసైటీ (టిఎంఆర్ఇఐఎస్) విద్యా సంస్థలో జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంపీ నామ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తొలి ఉప రాష్ట్రపతి, భారత రత్న అవార్డు గ్రహీత మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పుట్టిన రోజును జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. నెహ్రూ క్యాబినెట్లో తొలి విద్యా శాఖా మంత్రిగా పని చేసి, తన రచనల ద్వారా సమాజాన్ని ప్రభావితం చేసిన గొప్ప మహనీయుడని పేర్కొన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వంలో మైనార్టీస్ కు పెద్ద ఎత్తున అవకాశాలు కల్పించడం ఒక చరిత్ర అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీల సంక్షేమానికి, వారి పిల్లలు విద్యాభివృద్ధికి సమున్నత స్థానం కల్పించారని అన్నారు. రాష్ట్రంలో మైనార్టీలకే కాకుండా బడుగు, బలహీన వర్గాల వారి పిల్లల సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. వెనుకబడిన వర్గాల జీవితాల్లో కేసీఆర్ నూతన వెలుగులు నింపుతున్నారని అన్నారు. విద్యా పరంగా పడే పునాదే భవిష్యత్లో సమాజంలో మంచి గుర్తింపును, గౌరవాన్ని తీసుకువస్తాయని తెలిపారు. ఉన్నతమైన ఆశయంతో చదివే విద్యనే మన ఆర్థికాభివృద్ధికి మార్గాన్ని సుగామం చేస్తుందన్నారు. మనం ఎంత ఎదిగినా చదివే మనకు ఉన్నత విలువలు, మహోన్నత స్థానాన్ని కల్పించి, గుర్తింపును తీసుకువస్తుందన్నారు.

ప్రపంచంలో ఒక్క విద్యకే గుర్తింపు ఉందని, మరేదానికి అంత గుర్తింపు లేదని అన్నారు. తాను ఎంత ఎత్తుకు ఎదిగినా తనకు ఇంకా చదువుకోవాలని కోరిక మెండుగా ఉందంటూ తన చిన్ననాటి విశేషాలను పిల్లలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో నామ పంచుకున్నారు. ఇనిస్ట్యూషన్ ఉపాధ్యాయులు, సిబ్బంది పిల్లల్ని తమ సొంత బిడ్డల్లా చూసుకుని, ఉన్నతులుగా క్రమశిక్షణతో పెంచడం ఎంతో అభినందనీయమని నామ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మైనార్టీల కోసం 204 స్కూల్స్, రెసిడెన్షియల్ కాలేజీలు, జూనియర్ కాలేజీలు ఏర్పాటు చేయడం గర్వంగా ఉందన్నారు. మైనార్టీస్ విద్యాసంస్థలే కాకుండా యావత్ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టడడం వల్ల విద్యా పరంగా కూడా మనం దూసుకుపోతున్నామని అన్నారు. అన్ని చోట్ల మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, పార్టీ వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, తెలంగాణ మైనార్టీస్ రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజెస్ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల విజిలెన్స్ ఆఫీసర్లు జమీల్ పాష, సీతారాములు, రీజినల్ కో ఆర్డినేటర్ అరుణకుమారి, ప్రిన్సిపల్ అబిదా సాల్మ్, రఘునాథపాలెం మెడికల్ ఆఫీసర్ పి. ఉషారాణి తో పాటు నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు ,కృష్ణ ప్రసాద్, సంస్థ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ నామ ను స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది శాలువతో సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, సిబ్బందికి నామ జ్ఞాపికలను అందజేశారు.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుడా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
అసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం
ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్,
ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం
నేలకొండపల్లి, రఘునాథపాలెం,
కొణిజర్ల, మధిర, చింతకాని,
బోనకల్, ముదిగొండ,
ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి,
వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్చార్జ్లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు,
నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక
ఆహ్వానం పలుకుతోంది. భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో
పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు
అసక్తి గల వారు సంప్రదించగలరు.
ఖాళీల వివరాలు
కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం రూరల్, లక్ష్మీదేవిపల్లి,
జూలూరుపాడు, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి,
పాల్వంచ టౌన్, పాల్వంచ రూరల్, దమ్మపేట,
భద్రాచలం టౌన్, భద్రాచలం రూరల్,
దుమ్ముగూడెం, చర్ల, పినపాక, కరకగూడెం,
ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్,
నియోజకవర్గ ఇన్చార్జ్లు:
కొత్తగూడెం,భద్రాచలం, ఇల్లందు
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565, 9010423030.